Reg. No. M. 3152.

# జమీన్ రైతు

"ZAMIN RYOT"
A Telugu Weekly Voice of Ryots & Zamin Ryots
ప్రతి శుక్రవారము ప్రకటింపబడును

సంపుటం 4
సంచిక 22

నెల్లూరు - 9-8-35 - శుక్రవారము

స॥ చందా 4-0-0.

## జమీన్ రైతులకొక మనవి

(ఆచార్య రంగాగారు)

ఆంధ్రదేశపు జమీన్ రైతు లెల్లెడల నిద్రమేల్కొన్నందులకు సంతసము. సంఘ బలంకూడా పొందుచున్నారు. రైతుసేవకుల సాఖ్యయు హెచ్చుచున్నది. వారి సభావీధిపై ఆ మూలన న్యాపతి నారాయణమూర్తి, అటు కరుణాకరుని సుబ్బారావు, ఇటు బద్దెపూడి వెంకటనారాయణ రెడ్డిగారలు నూత్న కాంతులతో మెరుస్తున్నారు. వీరందరి శ్రమ ఫలించడానికి, వుద్యమం బలపడడానికి, రానున్న శాసనసభ ఎన్నికలను కష్టతరమైన పరీక్షయందు నెగ్గడానికి జమీన్ రైతు పత్రికను బలపరచవలెను. సంఘానికి ధనమగత్యం, ఈ రెండుశక్తుల సంపాదించనిదే మన వుద్యమం బలపడను. సిమ్లాలో నాకివ్వబడు రెండునెలల 'రైతు' సెలవుకాలంలో రైతునాయకులు, సేవకు లీరెండు అవసరాల దీర్చ బ్రయత్నించ ప్రార్థితులు. రైతుల అవసరాలు, కష్టాలనెరింగిన సేవకులెవ్వరు యెచ్చట నిద్రించరని విశ్వసింతును.

## వ్యాఖ్యలు' విమర్శలు

### సామ్రాజ్యతత్వం

**ఇంగ్లండు-ఇండియా.**

పండు చేతికిచ్చి, నాయనా, తినరా అని తల్లి బ్రతిమాలుకుంటుంది ప్రేమచేత తినపంతం చెల్లలేదని, మూర్ఖంతో కాల దన్ని వేస్తాడు పిడ్చిపిల్లవాడు ప్రేమతరంగాలు పొర్లిరావడంచేతనేగదే తల్లిబిడ్డని నాలుగుమోది, పండును తినిపిస్తుంది. బ్రిటీషు ప్రజలు భారతీయ శ్రేయస్సును కోరి, ఉత్తమమైన పండును ప్రేమాపురస్సరంగా ఇచ్చారు. ఇచ్చినవారి హృదయం తెలిసికోకుండా, కోతిపిడికిలిపట్టే, ఇండియా శ్రేయస్సుకోరే, ఇంగ్లాండు నాలుగుదెబ్బలువేసి అయినా, సంస్కారఫలాన్ని తినిపిస్తుంది. ఏల? తనబిడ్డమీద గల అపారమైన ప్రేమచేత!!

* * *

**జపాను-చీనా.**

జపానుదేశం చీనాను అతి త్వరితంగా ఆక్రమణం చేస్తూవుంది. రాచకీయంగా, ఆర్థికంగా, చీనాదేశాన్ని చాలావరకూ లొంగదీశారన్నమాటే! జపాన్ మంత్రిగారు చీనావారికి సందేశం చాలా దివ్యంగా ప్రసాదించారు. చీనా రాజ్యాక్రమణాభిలాష తమకులేదట. చీనావారిమీద తమకు ఎక్కువ పూజ్యభావం కలదట. తమ మహోన్నతా దర్శాలున్నా, మతగ్రంథములున్నా, సంఘ నిర్మాణ రహస్యములున్నా, చీనాదేశపు మహర్షుల దివ్యవాక్కులనుండి వెలలివబుక్కులేనని ఉగ్గడించారు. చీనావారిని ఇంతకాలంగా నిద్రనుంచి మేల్కొంచమని, ఎన్నోవిధాలచెప్పి చూచినారట! సోమరులై, మందుండలు మ్రింగుతూ వుంటే, చుట్టూ తిరుగాడుచుండే రాబందులు ఊరకవుంటవా! బిడ్డలు తమ క్షేమ యోగాలు తెలిసికోలేక బాధపడుతూ వుంటే, పెద్దలు వూరకవుంటారా!

* * *

నానాజాతి సంఘంవారు మరొసారి అబిసీనియా, ఇటలీ, తగవులలో అడ్డుపడ్డారు. అబిసీనియాలోవుండే నల్లపురుగులన్ని ఏరుకోనితినడానికి సంకల్పించిన ముసోలినీకూడా, జాతిసమితివారి హుకుముమ గౌరవించడంచూస్తే చాలాదీర్ఘంగా పోతూవున్నయి ఊహాతరంగాలు. పెద్దలుచెప్పినమాటలు వినకుండా పెంకెపట్టుపట్టితే, చంపకాయలు తప్పవని ఏమయినా ఆకాశవాణి పలికిందేమో! ఆఫ్రికావారికి ముసోలినీ చవిచూపించాలి అని ఇటలీపత్రికలు బడాయీలు కొట్టుతున్నాయి. ప్రపంచంలో రాజకీయాలన్ని నేడుసాలెగూడులాగ పెనుచుకోనిపోయియుండేసంగతి ఉద్రేకంలో మరపునకువచ్చిందిగాబోలు ఇటలీ నియంతగారికి ఖడ్గాల ఝుళిపించే వారికంటే, బేరసారాల్లో పేరొందినఆంగ్లేయులు నిజంగా జోక్యం చేసుకుంటే యుద్ధంఅంతసులభంగా జరుగుతుందా ఈడెన్‌గారు తమస్వంతభూమినైనాకొంతత్యాగంచేసి యుద్ధంఆపడానికి తలపడతామని నొక్కిపలికినపుడు, ముసోలినీ, తనకు ఎంతప్రాతికూల్యంవుందో అప్పుడు గ్రహించకపోయినాఇపుడయినా గ్రహించక పోయినాడా మాసం గడువులో రాజీకుదరవలసియే వుంటుంది. రాజీకిరెండుపక్షులు అంగీకరిస్తారనే అనిస్తాం లేకపోతే...

* * *

యుద్ధంవల్ల జననాశమేగాకుండా, విజ్ఞానతేజంతో నిర్మితమైన విలువగల ప్రపంచమంతా, దుమ్ముదుమారం కాగలదని, అన్నిదొరతనాలకూ తెలుసు. యుద్ధానికి తయారైనపుడే శాంతిగలదను సూత్రం శిరసావహించుకొని దొరతనాలంతా, ఉండేద్రవ్యాన్ని మారణాయుధ నిర్మాణానికి పూనుకొన్నాయి. వీరి పోకడలంతా సూక్ష్మంగా తిలకించే లోకం వూరకవుంటుందా. లోకమంతా యుద్ధకలవరం- వ్యాపారస్తులు కోట్లకొలది పెట్టుబళ్లతో ఆయుధాలను నిర్మించడం. విదేశాలకు ఎగుమతి చెయ్యడం, వ్యాపారాభివృద్ధిచేత ధభివృద్ధి అగుతుందనీ, నిరుద్యోగం తగ్గుతుందనీ, దొరతనాలు వీరికి ప్రోత్సాహంచెయ్యడం వెలలేని యీ యుద్ధ సామగ్రిని నిర్మించి, దొరతనాలు తమవద్ద ఎంతకాలం ఉంచుకోగలరు? వుపయోగించకుండా, విలువగల వస్తువులు ఎంతకాలం వుండగలవు? వేనకువేలు విమానాలు, నౌకలు టార్పిడోలు, ఇత్యాది నవీనయంత్రాలు నిర్మించి, వానిని సద్వినియోగ పరచకపోతే, వెచ్చించిన ద్రవ్యం సంగతి ఆగుటకు?

* * *

**ఆతిథ్యము:—**

మద్రాసు హోం మెంబరుగారు శ్రీ గవర్నరుగారి ఇంటి ఖర్చులకొరకు 69 వేల రూపాయలు కోరడం, మనము ఇష్టపడ్డా, పడకపోయినా, ఖర్చుపెట్టడం సహజం మన సలహాలను అడిగినప్పుడు ఇవ్వడం ధర్మం. ఈ అనవసర ఖర్చులను తగ్గింప వలసినట్లు శ్రీ రుక్మిణమ్మగారు కోరడం దక్షిణదేశపు భారత స్త్రీల ఆతిథ్య ధర్మానికి లోపమన్నాడు శ్రీ హోం మెంబరుగారు. ఏలాంటి ఆతిథ్యమో, పన్నీరు శెల్వంగారికి ఇంకా రుచింపలేదు కాబోలు? ఏమీ ఎరుగని బిడ్డ శకుంతల దుర్వాసుల శాపానలానికిగురియై, సకలకష్టాల పాలుపడగా కనులారా చూచి, చెప్పుకోడానికి లేక, ఓర్చుకోవలసిన ఆతిథ్యం ఇచ్చినా తప్పదు యివ్వకున్న తప్పదు. దక్షిణాత్య పతివ్రతల మంగళసూత్రాలే అవమానంగల్గమాతుంటే నోరులేని హోం మెంబరుగారు నేడు పలికే దివ్యవాక్కులు ఎక్కడనుండి వచ్చాయో!

* * *

**అధికార వ్యామోహం!!**

కాంగ్రెస్‌ధీరులు అధికారాలు చూరగొనడం చాలామందికి ఇష్టంలేకుండా వుంది. ఇందుకు కారణాలు లేకపోలేదు. అధికార వ్యామోహం మానవ స్వభావమనిన్ని, ఏఅధికారవర్గాన్ని మనము ఇష్టపడడంలేదో, దాని ప్రవేశించడం అవినీతికరమనన్నీ దీనికి కారణాలంటారు. రహస్యం అదికాదు. శత్రువ్యూహాన్ని ఛేదించాలనంటే, సకలవిధముల అవకాశాలు చేపట్టడం యోధలక్షణం. ఆదర్శాలు, అభిప్రాయాలు నిష్కల్మషాలైతే, సంశయాలు ఎందుకు పుట్టగలవు!

# దర్శి డివిజన్‌లో పంచాయతీలు స్థాపించవలసిన గ్రామాలు.

స్థాపించబడవలసినది.

(పంచాయతీ ప్రియుడు)

| | | జనసంఖ్య. |
|---|---|---|
| 1. | బొదావురు | 1926 |
| 2. | బొద్దికూరపాడు | 2647 |
| 3. | చందలూరు | 2825 |
| 4. | నందనవరం | 1465 |
| 5. | దర్శి | 3141 |
| 6. | శేకనకొండ | 1067 |
| 7. | గంగవరము | 1269 |
| 8. | గుడిపాడు | 1872 |
| 9. | కొచ్చర్లకోట | 1537 |
| 10. | కోటికలపూడి | 1544 |
| 11. | కురిచేడు | 3082 |
| 12. | లక్కవరము | 1771 |
| 13. | మన్నేపల్లి | 3181 |
| 14. | ముండ్లమూరు | 1085 |
| 15. | నాగంబొట్లపాలెం | 2584 |
| 16. | పెదవుల్లగల్లు | 1059 |
| 17. | పోలవరము | 1078 |
| 18. | పొతకమూరు | 3179 |
| 19 | పొట్లపాడు | 1949 |
| 20. | పూరిమెట్ల | 1058 |
| 21. | రాజంపల్లి | 1151 |
| 22. | సామంతపూడి | 1190 |
| 23. | శివరాంపురం | 1542 |
| 24. | వీరయపాలెం (తూర్పు) | 1042 |
| 25. | డిటో పడమర | 1411 |
| 26. | మారెళ్ల | 1770 |

నోటు:—మెట్టతాలూకా అయినా, పెద్దగ్రామాల సంఖ్య హెచ్చుగానున్నది ఇది దిక్కు-దివాణంలేని తాలూకా. దీనికి బాధ్యులెవరో ఎవర్ని అడగాలె? నాయుడుగారికి ఈగొడవలేమిబట్టవు. వెంకంబొట్లుగారికి బత్తాలు కొరతలేకుండా ముట్టితే చాలు. వెంకట్రమణారెడ్డిగారికి ఏపద విలభ్యపడలేదనే జుగుప్సతో ఈలాంటి వాటి జోలిబట్టరు. శాసనసభ్యులాతీరుగా ఎన్నికల్లోదర్శనమిస్తారు. ఇక వెంకటాద్రిరెడ్డి, పట్టాభిరామయ్యగార్లవంటి వార్లయినా కొంచెంపూనుకోవాలె. తాళ్ళూరివారి దరఖాస్తు కొన్నేళ్లగా పెండింగులో ఉండటానికి కారణమెవరైనా చెప్పగలరా! జమీన్దారి ఏరియా పంచాయతీలు పెట్టకూడదని ప్రభుత్వఉత్తరవేమైనా కలదాయని సందేహం. ఈజిల్లా పంచాయతీ ఆఫీసరు గూడ జమీందారీ గ్రామాలంటే ఉదాసీనం వహిస్తున్నాడు. కానీ చూద్దాం.

## మేజరు పంచాయతీలకు 70 వేలు.

ఇండియాగవర్నమెంటువారు గ్రామ పునరుద్ధరణ కొసంగిన కోటి రూపాయల నుండి మద్రాసు రాష్ట్రమున కొసంగబడిన 17 లక్షలలో మేజరుపంచాయతీలకు 70 వేలు నీటిసదుపాయములకు గవర్నమెంటువారు యివ్వనిర్ణయించిరని తెలియుచున్నది.

# స్వాగతము.

(జూలై 28 తేది జరిగిన ఉదయగిరి తా॥ జ॥ రై॥ మహాసభలో చదువబడిన గేయము)

I

నిన్న మొన్నటిబాల, నిలువనేరనిబాల
నెన్నడెరుగని, నాయకోత్తముల కెదురేగి
నెట్లు, స్వాగతమిచ్చునో, వెరగంది
యున్న కేగతి నిల్చునో॥

చిన్ని చేతుల మ్రొక్కి, చిగురు భావమువిప్పి
తన్నుదానెరిగించి, తగిన స్వాగతమిచ్చి
కన్నవారికి దెచ్చునోకీర్తి లే
కున్న, మానము దాల్చునో

ముద్దుమాటలనాడ మొదలిడిన వెంటనే
పెద్దలాహ్వానించు పెత్తనంబని జంకి
ముగ్ధరాలైయుండునో, స్వాగతము
ముద్దులొల్కక చింకునో

నడకరీతి నేర్పు నాధున న్వేషింప
న ప్రయత్నంబుగా నాత్మేశుడెదురైన
నడుగు ముందుకువేయునో తన్మయత
నర్చింప మరపొందునో

ఆగతానాగతము లరసి మార్గము జూప
నేగుదెంచిన రైతుశ్రేయోభిమానులకు
రాగమొప్ప మెలంగునో, సిగ్గుచే
మూగ సంజ్ఞలుజేసునో

పల్లెటూరబలౌట, ప్రథమదర్శనమౌట
వెల్లడింపగభావ, మెల్గురావడనుల్కి
తల్లడిల్లుచు జూచునో, నరకంట,
మెల్లబాహులు జాపునో

నూతనోద్యమ్ముల నూత్న విధానముల
నూత్న భంగివరించు నూతనాశయముల
న్నే తీరుచవిజూచునో, సద్భోధనా
మృతంబెటు గ్రోలునో

లేశమైనను విద్యలేమి మోటుదనంపు
వేసబాసల భక్తి వివరించు స్వాగతము
కే క్షమాపణ గోరునో ప్రణమిల్లి
నే సుదీవన లందునో

II

స్వాగతము, స్వాగతము, స్వాగతము దేశోద్ధారకులకు ॥స్వా॥
భారతమాత బానిసత్వమును బాపగ, కంకణముల్ ధరించి
నేలీలముక్తి కనువౌ మార్గంబును నేర్పుగనే తెంచెడి
నాయకులకు ॥స్వా॥

భారతభాగ్య శుభోదయంబునకు భారకర్త
లీకృషీవలుడె, భావిభార మతనికి దెల్పగనిటు
బరదెంచెడి నాయక సోదరులకు ॥స్వా॥

హిందుదేశమునకును వెన్నెముకౌ, హీన దశను
నీహాలికుడుండగ బొందసుఖము కల్లనుచు
త్వదీయాభ్యుదయమునకు కృషిసల్పు త్యాగులకు ॥స్వా॥

సంఘబలమె నిక్కాలంబునగె
ల్వంగ సాధనంబని జాటుచు రై
తాంగశక్తి మేల్కొల్పి దారిజూ
పంగ వచ్చు రంగాది ప్రముఖులకు ॥స్వా॥

అంటరాని తనమును బాపగ, వె
న్నంటి తరుముచును, మహాత్మ్యలం, దా
గుంటదేమొ చూతె మంచిటకు,
దయచేసిన హరిజన నాయకులకు॥


సుగుణములగల

### సుఖవిరేచన తైలము.

"కొండిన్యగారి సుఖవిరేచన తైలము మలబద్ధమును పోగొట్టుటకు నిరపాయకరమైన దేశీయౌషధమనుటకు సందియము లేదు. బేదికై యివ్వబడు ఔషధములు సామాన్యముగా పైత్య వికారములను కలిగించును. అట్టి దుర్గుణములేవియు దీనియందు లేవనులయే యీ తైలము యొక్క ప్రాశస్త్య మనవలెను మోతాదుకూడ మితిమించియుండక చుక్కలవంతున కాఫీలోగాని, టీలోగాని, వేడినీటిలోగాని, తీసికొనుట వలననే సుఖవిరేచనమై ప్రేగులన్నియు శుభ్రపడును. ఈమందు పిల్లలకు, పెద్దలకుకూడ ఉపయోగించ బడినది. నిరపాయముగా పని చేయునది. విపరీతమైన వెలలుగల ఇతరమందులను వాడుటకంటె ఈ తైలమును వాడుట చాలమంచిది. అందరికి అక్కరకువచ్చు ఔషధము పుటవల్ల ప్రతియింట నుండతగినది"

ఆంధ్రపత్రిక 25-1-34

20 మోతాదులుగల సీసా 1-కి 0-4-0

తపాలఖర్చు ప్రత్యేకము.

కొండిన్యడిపో కృష్ణాపురం.
కోడంబాకంపోష్టు—మద్రాసు.

### వకుళాదిసుగంధతైలము

తలవెరుగుటకు వుపయోగించుకొన్న పార్శ్వపు తలనొప్పి కండ్లమంటలు చిరకాలముండి బాధించు తలనొప్పులను నివారించి వెంట్రుకలను కుచ్చులవలె పెంచును.

4 ఔన్సుల సీసా రు .0_8_0.

### తిమిరభాస్కరాంజనము

కండ్లకు కాటుకగా నుపయోగించిన మసకలు రేచీకటి, తిమిరములు, నీరుకాచుట (క్యాటరాక్ట్) చూపు వకటి రెండుగా కనుపడుట మొదలగు చూపునకు సంబంధించిన కంటి వ్యాధులను పోగొట్టును.

విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల,
హెడ్డాఫీసు బ్రాంచి
కో వూ రు. ట్రంకురోడ్డు, నెల్లూరు.

### ఉచితచికిత్స

స్త్రీవ్యాధులకు—గనేరియాకు

స్త్రీ వ్యాధులు, సుఖవ్యాధులు, వానివలన గలిగిన కీళ్ళనొప్పులు గండమాలాదులకు పదిసంవత్సరములకు అనుభవమునై చికిత్స వ్యాధి ఎంత తీవ్రముగనున్ననుసరే.

వంతెంగి సుబ్రహ్మణ్యశర్మ,
అత్తిలోట నెల్లూరు.

## నేషనల్ ఇండియన్ లైఫ్ యిన్సూరెన్సు కంపెనీ, (లిమిటెడ్)

### సిన్హా ప్రభువుగారి ప్రశంస.

లండను,
5 సెప్టంబరు 1934

ది మేనేజింగు ఏజెంట్లు,
నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెని (లిమిటెడ్.)
12 మిర్జాపూర్ రోడ్డు, కలకత్తా.

అయ్యా,

నాస్వంత జీవిత భీమా పాలసీ నెం. నెం 6249 యల్. బి పూర్తికాగానే, వాగ్దానము చేయబడిన మొత్తము అతి త్వరితముగా కలకత్తా నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్ వారిచే తీర్మానింపబడినదని తెలుపుటకు మిగుల సంతోషముగా నున్నది. ముఖ్య కాగితములను వారికి పంపినవెంటనే రు 10,000 లు చెక్కు నాకు చేరినది. నాపాలసీ అమలులోనున్న కాలములో కంపెనీవారు నాయెడల కనబరచిన మర్యాదను నేను చాలా మెచ్చుకొను చున్నానని తెల్పుటకు నాకు సంతసముగ నున్నది.

ఇట్లు,
(సం) సిన్హా ఆఫ్ రాయిపూర్

వివరములకు:—

సబ్ ఆఫీసు, వెంకటేశ్వర్ రోడ్డు, బెజవాడ.
1011 సుల్తానుబజారు, హైదరాబాదు.

యం. రామారావు, ఆర్గనైజరు, అత్తితోట అగ్రహారం, నెల్లూరు
టి. వి. రాఘవయ్య, సెక్రిటరి.

మద్రాసు రాజధాని (స్వదేశీ సంస్థానములుచేరి)
334, తంబుశెట్టివీధి, పోస్టుబాక్సు నెం 150, మద్రాసు.


## నెల్లూరులో పోలీసు సోదాలు.

ఈనెల 2 తేదిన మద్రాసు నుండి రాబడిన సి. ఐ. డి. ఉద్యోగి రావుసాహెబ్ ఇ. పోలయ్య నాయుడుగారు, నెల్లూరు సర్కిల్ యిన్స్పెక్టరు పి. మునిలాలాగారి సాయముతో ఈక్రింది 6 ప్రదేశముల సోదాచూచిరి.

1. వెన్నెలకంటి రాఘవయ్యగారి ఇల్లు. ఇచ్చట యేమియు దొరకలేదు.

(2) జిల్లాకాంగ్రెసు కార్యాలయము- ఇచ్చట దొరికిన పుస్తకములు.

I The Two worlds.
II The Communist party.
III Communism is our ultmatum.
IV Colonial Policy of British Imperialism.

వీటిని తీసుకొనిపెళ్ళిరి.

(3) ఖం. కృష్ణరావుగారి (బ్యాంకి సెక్రటరి) యింట్లో నుండి పట్టుకె పెళ్ళినవి.

I కృష్ణ జిల్లా కాంగ్రెసు సామ్యవాద సంఘము వారి కరపత్రము "మనధనం"
II రైల్వేయంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి వ్రాసిన ఉత్తరాలు.
III రంగాగారు నిడుబోలు రైతాంగ విద్యాలయములో ఉపన్యాసాలిచ్చుటకు రమ్మని వ్రాసిన ఉత్తరము.

(4) యువజన కార్యాలయమున, ఈక్రింది వాటిని తీసుకొని పెళ్ళిరి.

I ఒక నోటు బుక్కు
II యువజనసంఘ ప్రణాళిక
III కూలి సంరక్షణసంఘ ప్రణాళిక
IV జమా ఖర్చు పుస్తకాలు
V కూలీల కష్టము లెట్లు పోతాయి అన్న కరపత్రము 859 కాపీలు మరికొన్ని కాగితాలు తీసుకొనిపెళ్ళిరి.

(5) యనమంద్ర శివరామయ్యగారి యింట్లో నుండి కొన్ని ప్రైవు కాగితములు తీసుకొనిపెళ్ళిరి.

(6) నెల్లూరు తాలూకా కొరుటూరు గ్రామమున గూడ ఇందుకూరుపేట పోలీసువారు కులతో జిల్లాకాంగ్రెసు సంఘ జనరల్ సెక్రటరి కందవరపు హనుమారెడ్డిగారి యిల్లు గూడ యీనెల 2 తేది సోదాచూచి యీక్రిందివి తీసుక పెళ్ళిరి.

I "అమ్మ" అను తెలుగు పుస్తకము రెండు భాగాలు
II గరిబాల్డి జీవితము
III కల్లూరిపగడ వెంకటేశ్వర శర్మగారి "జమీందారీ రైతు సమస్య"
IV కాకినాడ కాంగ్రెసు అధ్యక్షోపన్యాసము.
V కాంగ్రెసు ఫండమెంటల్ రైట్సు కాకితాలు 188 కాపీలు.

వీటికి రశీదు అడుగగా యివ్వలేదట.

పూడిపర్తి, సర్వేపల్లి సమీపమునయుయున్న ఆచ్చటను పోలీసువారు పెళ్ళివిచారణ సలిపినట్లుగూడ తెలియుచున్నది.


తేది ఎదురుచూడుడు !!

త్వరలో తప్పక ప్రదర్శింపబడును.

తేది ఎదురుచూడుడు !!

## ది న్యూ టాకీ పిక్చర్ పాలస్, నెల్లూరు.

ముద్దులొలుకు క్రొత్త హాలులో

కలకత్తా అరోరా ఫిలిం కార్పొరేషను వారిచే తయారుచేయబడిన

తెనుగులో మాట్లాడే గొప్ప ఫిలిం

## సతీ అనసూయ

త్వరలో ప్రదర్శింపబడును


నీతిదాయకమగు కథ ! కథనకళలు తెచ్చిన నటులు !!

తుంగల చలపతిరావు
యస్. పి. లక్ష్మణస్వామి
యం. గోపాలరావు
యస్. కృష్ణమాచారి.
మిస్. డి. కోటిరత్నం
డి. లీలాకుమారి.
డి. వెంకుబాయి.
రంగపుష్ప చిత్ర

మొదలగు పేరుపొందిన నటకులు ఇందు పాల్గొనియున్నారు.

మృదుమధురమగు పాటలు ! కోకిల గానమును ధిక్కరించు గానము !

టి. బాబురావు, మేనేజరు.



నేత్ర పర్వమొనర్చు చక్కని దృశ్యములు !
హాయిగొల్పుపాటలు ! అమృతబిందువులవంటి మాటలు !

యస్. అహమ్మద్ ఖాన్, ప్రొప్రయిటరు.


Printer, Publisher, and Editor—N. Venkatrama Naidu – ZaminRyot Press, Gandhi Chowk, Nellore.